క్లుప్తంగా

ఆలయ కమిటీ ఎన్నిక



వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు



కుమారస్వామి, ప్రధానకార్యదర్శి

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీని గ్రామ ప్రజలు ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరమాచినేని వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కానర్ల రాంబాబు, బైకాని ఓదేలు, సొన్నాయిల భిక్షపతి, నరాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మూల కుమార స్వామి, కోశాధికారిగా గింజపెల్లి కోషోర్, కమిటీ సలహాదారులుగా సూరపనేని సురేష్, అంకం వినయ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా వల్లభనేని శ్రీనివాస్, పైడాకుల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులుగా బిజ్జ సురేష్, పంగ రవీందర్, పల్లపు కుమార్, ప్రచార కార్యదర్శులుగా రంజిత్, తాళ్ల ప్రేమ్‌సాగర్, కొండ రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సలేంద్ర రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి వాసం రాకేష్, హిమేష్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



చిట్యాల: వాహనాదారులు మద్యం తాగి వాహనాలను నడపొద్దని ఎస్సై జంగిలి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనాదారుడు మద్యం తాగి వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురికావల్సి వస్తుందని అన్నారు. మద్యం తాగి వాహనాలను నడపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మద్యం తాగి వాహనాలను నడిపిన పడిదల దేవేందర్‌రావు, అల్లం సమ్మయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పరామర్శ



ములుగు/ములుగు రూరల్: మండలంలోని ఇంచర్లకు చెందిన జర్నలిస్టు కుంచం రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో బాధితుడిని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్వర్ చారిట్రబుల్ ట్రస్టు తరుపున రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట మీడియా ప్రతినిధులు, సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఉన్నారు. అనంతరం జనవరి 28న విద్యుత్ షాక్ గురై మృతిచెందిన ఎస్సీ కాలనీ వాసుడు బోడ అంజిత్‌కుమార్, ల్యాడ విజయ్‌ల కుటుంబాలకు తస్లీమా పరామర్శించారు. ఇరుకుటుంబాలకు రూ.10వేలతో పాటు 50 కేజీల చొప్పున సాయం అందించారు. ఎర్రిగట్టమ్మ వద్ద గుడిసెలో నివసిస్తూ మృతి చెందిన సాయిరాం, మండల కేంద్రానికి చెందిన రమేష్ కుటుంబాలకు రూ.2వేలు, 50 కేజీల చొప్పున బియ్యం అందించారు.

బియ్యం పంపిణీ



ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల పంచాయతీ పరిధి అంబేద్కర్ నగర్‌కు చెందిన కాసబోయిన సాయితేజ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మార్పీస్ నాయకులు నెమలి నర్సయ్య ఆదివారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఆయన వెంట నాయకులు రమేష్, నాంపెల్లి స్వామి, సాంబయ్య, రవీందర్, రాధకృష్ణ, సుధాకర్, కుమార్, సావిత్రి, రజిత ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



మల్హర్: మండలంలోని వల్లెకుంట గ్రామానికి చెందిన పావిరాల రాజమల్లు కాలు సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. కాలు సర్జరీ వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును సంప్రదించారు. ఈమేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.25లక్షలు మంజూరు చేయించారు. ఆస్పత్రి సహయకుడి ద్వారా ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్‌ఓసీని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రజాధనం వృథా!



కొత్తమల్లూరులో బోర్డుకే పరిమితమైన క్రీడా ప్రాంగణం



పల్లె ప్రకృతి వనంలో తాగిపడేసిన మద్యం బాటిళ్లు

- నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు
- అసంపూర్తిగా క్రీడా ప్రాంగణాలు, శ్మశాన వాటికలు

మంగపేట: గ్రామాల్లో అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల ఖర్చు చేసిన ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. పాలకులకు, అధికారులు ముందు చూపు లేక ప్రజా ధనాన్ని వృథా చేశారనే ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కువగా అసంపూర్తిగా వదిలేసిన శ్మశాన వాటికలు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ పూర్తయిన వాటిపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడి నిరుపయోగంగా మారాయి. సంబంధిత అధికారులు, పనులు పొందిన గుత్తేదారులు కుమ్మక్కై పనులు పూర్తి కాకుండానే పూర్తయినట్లు రికార్డుల్లో చూపించి నిధులు కాజేశారని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

అసంపూర్తిగా అభివృద్ధి పనులు

మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.4 నుంచి రూ.09 లక్షల అంచనా నిధులతో చేపట్టిన 45 తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పనులు ప్రారంభంలోనే నిలిచిపోయాయి. ఓ మండల స్థాయి అధికారి కొందరితో కుమ్మక్కై రెండు పూర్తయినట్లుగా రికార్డుల్లో చూపించి రూ.8 లక్షలు కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా రూ.12 లక్షల పంచాయతీ రాజ్, ఈజీఎస్ నిధులతో 25 శ్మశాన వాటికల నిర్మాణం పనులు 80 శాతం వరకు పూర్తయినప్పటికీ రోడ్డు సౌకర్యం, ఇతర ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయక పోవడంతో మండలం మొత్తంలో ఒకటి రెండు తప్ప మిగితావన్నీ నిరుపయోగంగానే ఉన్నాయి. పల్లెప్రకృతి వనాలపై ఏమాత్రం శ్రద్ధ చూపక పోవడంతో పశువులు, మేకలు సంచరిస్తుండటంతో మొక్కలు చనిపోగా మందుబాబులు, పేకాట రాయుళ్లకు అడ్డాలుగా మారాయి. గ్రామాల్లో రోజు వారీగా తడి చెత్త పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లలో వర్మి కంపోస్టు తయారీ చేయాల్సి ఉండగా పంచాయతీ అధికారులు వాటి నిర్వహణపై దృష్టి సారించక పోవడంతో రెండేళ్ల నుంచి నిరుపయోగంగా ఉంటున్నాయి.



పల్లె ప్రకృతి వనంలో చనిపోతున్న మొక్కలు

అధికారుల తీరుపై విమర్శలు

గ్రామాల్లో కోట్ల రూపాయల ఖర్చులతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారినా సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోక పోవడంపై ప్రజల నుంచి అనేక విమర్శలు వస్తున్నాయి. కలెక్టర్ దృష్టి సారించి నిరుపయోగంగా ఉంటున్న వాటిని వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

చర్య తీసుకోవాలి



ప్రజాధనంతో చేపట్టిన పనులను అసంపూర్తిగా వదిలేసిన విషయంపై కలెక్టర్ తక్షణమే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలి. పనులు పూర్తి కాకుండానే పూర్తయినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బిల్లులు చెల్లించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా పల్లె ప్రకృతి వనాలు సెగ్రిగేషన్ షెడ్స్, శ్మశాన వాటికలను వినియోగంలోని తీసుకురావాలి

– శ్రావణ్‌కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

వినియోగంలోకి తీసుకువస్తాం..



సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నిరుపయోగంగా ఉంటున్న వాటిని వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతాం. అదే విధంగా అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేయాడానికి కృషి చేస్తాం.

– కొండా వెంకయ్య, జిల్లా పంచాయతీ అధికారి

రిజర్వేషన్ హామీని నెరవేర్చాలి



మాట్లాడుతున్న పులి దేవేందర్

భూపాలపల్లి రూరల్: పార్లమెంట్ ఎన్నికలలోపే ప్రభుత్వాలు ముదిరాజ్‌లకు ఇచ్చిన రిజర్వేషన్ హామీని నెరవేర్చాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు అకుల సుభాష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పులి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు రిజర్వేషన్ ఫలాలు అందక విద్యా ఉద్యోగ సాధికారతలో వెనుకబాటుకి గురి అవుతున్నారని ఆరోపించారు. ఈ వెనుకబడితనాన్ని పోగొట్టడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏకి మారుస్తాం అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అది వెంటనే ఈ పార్లమెంట్ ఎన్నికలలోపే అమలు చేయాలని, ఉద్యోగాలు లేక ముదిరాజ్ యువత ఎనుకాబాటుకు గురి అవుతున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడు అకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజులు విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయాలలో కూడా రాణించాలని అందుకు ముదిరాజ్ నాయకులు ముందు వరుసలో ఉండి ప్రోత్సహించాలని సూచించారు. మండల కమిటీలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు స్వామి, రాంబాబు, శ్రీను, వెంకటేశ్వర్లు సతీష్, రాజేందర్, మహేందర్, హరీష్, వెంకటేష్, అశోక్, మురళి పాల్గొన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి



పనులపై అవగాహన కల్పిస్తున్న హరీష్

మల్హర్: జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ గిరి హరీష్ తెలిపారు. మండలంలోని తాడిచర్ల గ్రామంలోని మిర్చి తోట వద్ద పనులు చేస్తున్న కూలీలకు ఉపాధిహామీ పనులపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు కలిగిన వారు ఉపాధిహామీ కింద పని చేస్తే దినసరి వేతనం రూ.272 చొప్పున 100 రోజులకు రూ.27200 పొందుతారని కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రేగ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ మెడగాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సీఓఈ పరీక్షలు



విద్యార్థులను లోపలికి పంపిస్తున్న ప్రిన్సిపాల్

చిట్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల వెలుగు కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు సీఓఈ (సెంట్రల్ ఆఫ్ ఎక్సలేంట్) పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ భిక్షపతి మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లేందుకు సీఓఈ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలపారు. ఈ పరీక్షకు 433 విద్యార్థులకు గాను 424 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జంగిలి రమేష్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న తిరుపతి

చిట్యాల: మండలంలోని డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, గడ్డం కొంరయ్య, బొట్ల రవి, నంద రాజు, నేరేళ్ళ సమ్మయ్య, శివరామకృష్ణ, మోహన్‌రావు, రాంబాబు, నాగరాజు, ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఏటూరునాగారం: మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1990–91 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముందుగా వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను వేదిక పైకి ఆహ్వానించి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు వారి పాఠశాల రోజుల్లోని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, దశరథం, రాజశేఖర్, సుధాకర్, చంద్రమౌళి, కిషన్‌రావు, కెఎస్ రావు, భాగ్య, వరలక్ష్మి, విద్యార్థులు కాకులమర్రి ప్రదీప్, శరత్, వలి, శ్రీనివాస్, భిక్షపతి, లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2001–02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఒకచోట కలుసుకొని అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి గురువులను మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతాచార్యులు, శ్రీలత, శ్రీమతి, హరినారాయణ, ఓదేలు, రాజేందర్, మోహన్‌రావు, సాంబమూర్తి, రాజు, సతీష్, చంద్‌పాషా, పూర్వ విద్యార్థులు రమేష్, నవీన్, చందు, సదానందం, దిలీప్, రాజేందర్, రాజు, శ్రీపాల్, కుమార్, లక్ష్మి, రజిత, మమత, శ్రీమతి, రాణి, శోభ పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస పరీక్ష

గణపురం: గణపురం పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డిపై నేడు (సోమవారం) ఉదయం 11 గంటలకు అవిశ్వాస పరీక్ష జరుగనుంది. 13 మంది డైరెక్టర్లు ఉన్న గణపురం సహకార సంఘంలో 11 మంది సభ్యులు ఇటీవల అవిశ్వాస ప్రతిపాదన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అవిశ్వాస పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి(ఎఫ్ఏసీ) డి.శైలజ నోటీసులు జారీ చేశారు. 13 మంది సభ్యులు ఉన్న సహకార సంఘంలో 11 మంది అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా అవిశ్వాసాన్ని బలపర్చడంతో అవిశ్వాసం నెగ్గికాంగ్రెస్‌కు చెందిన డైరెక్టర్ చైర్మన్ కానున్నారు.

అవిశ్వాసం కక్ష సాధింపు చర్య

నాలుగు సంవత్సరాల క్రితం గణపురం పీఏసీఎస్ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఏఐఎఫ్‌బీ ఇతర రాజకీయ పార్టీల ఒప్పందంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటి నుంచి రాజకీయాలకు అతీతంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తుంటే అధికార కాంగ్రెస్ పార్టీ తనపై అవిశ్వాసం పెట్టి కక్ష్య సాధింపునకు పాల్పడుతోందని ఆరోపించారు.

కమిటీ నియామకం



అన్నారెడ్డి, కమిటీ చైర్మన్

మొగుళ్లపల్లి: మండలంలోని మొగుళ్లపల్లి–ముల్కలపల్లి గ్రామాల మధ్య నిర్వహించే శ్రీ సమ్మక్క–సారలమ్మ జాతర ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆదివారం రెండు గ్రామాల జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లు తెలిపారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా చదువు అన్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్సాని నరసింగారావు, బుర్ర మహేందర్, ఎలేటి రాజిరెడ్డి, బుర్ర సదయ్య, బండారి కొండయ్య, రాజయ్య, పడిదల జగ్గారావు, కొడారి ఓదెలును ఎన్నుకున్నారు. అలాగే సహాయ కార్యదర్శులుగా శనిగరపు లింగయ్య, వెన్నెంబ్ల రవి, చెక్క కొమురయ్య, పసునూటి సార పాపయ్య, కోశాధికారులుగా వీణవంక చారి, దండెబోయిన రాజేరు, కట్కూరి శ్రీధర్, వెన్నెంబ్ల సదయ్య, కార్యవర్గ సభ్యులుగా వీణవంక నవీన్ కుమార్, రక్తాన్ని గోపాల్‌రావు, పడిదల నర్సింగారావు, వీణవంక రాజు, చింతకింది నగేష్, కనికిరెడ్డి మల్లయ్య, వీణవంక రాజన్న, బండారి పోచయ్య, ఓనపాకల బాబు, నల్లభీమ్ మల్లయ్య, గాజుల దామోదర్, బత్తిని శంకరయ్య, వీణవంక నిరంజన్, అన్న సదయ్యను ఎన్నుకున్నారు.

కాళేశ్వరంలో మహిళపై కుక్క దాడి



గాయపడిన కిష్టక్క

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సీ కాలనీలో మహిళపై ఎర్రి కుక్కదాడి చేసిన ఘటనలో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆదివారం కూలీపనికి వెళ్లి వస్తున్న మబ్బు కిష్టక్క(30) అనే మహిళపై ఎర్రిలేచిన కుక్కదాడి చేయడంతో తీవ్ర గాయం అయింది. స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి క్షతగ్రాతులురాలును మహదేవపూర్ సామాజిక ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి వైద్యసేవలందిస్తున్నారు.

పట్టించుకోని యంత్రాంగం

కాళేశ్వరంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్న జిల్లా అధికారయంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఎర్రిలేచిన కుక్కలు పదుల సంఖ్యలో గ్రామంతో తిరుగుతూ స్థానికులతో పాటు కాళేశ్వరాలయానికి వచ్చే భక్తులను సైతం గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. ఇటీవల వారం కిందట రాత్రిపూట ఓ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు కండక్టర్, చిన్నారులు, వృద్ధులను గాయపరిచాయి. సుమారు గ్రామంలో 400లకుపైగా కుక్కలు ఉండగా కొన్ని పెంపుడు కుక్కలు కాగా, మరి కొన్ని ఊరకుక్కలు, అందులో పదుల సంఖ్యలో ఎర్రిలేచి తిరుగుతున్నాయి. సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా కనబడితే కరిచి గాయపరుస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. దీంతో పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు. జిల్లా పంచాయతీ యంత్రాంగం నివారణ చర్యలు తీసుకోక పోవడంతో ఎర్రి కుక్కలు పేట్రేగిపోతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఎర్రిలేచి తిరుగుతున్న కుక్కల నుంచి స్థానికులు, భక్తులను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

మేడిపల్లిలో ఊరి కొలుపు

కాటారం: కాటారం మండలంలో ఆదివారం ఊరికొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజుల ముందు నుంచి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన, లక్ష్మిదేవర ఉపాక్షన జరిపించారు. ఊరు కొలుపులో భాగంగా శనివారం రాత్రి నుంచి కొలుపు ప్రక్రియ ప్రారంభించి గ్రామస్తులకు కథను వినిపించారు. అనంతరం సంప్రదాయ బద్ధంగా ఊరు కట్టడి నిర్వహించారు. గ్రామస్తులు జాతీయ రహదారిపై వాహనాలను నిలిపివేశారు. దీంతో ఉదయం రెండు గంటల పాటు కాటారం–భూపాలపల్లి జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఎస్సై అభినవ్ సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పినప్పటికీ వారు ఒప్పుకోలేదు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పరీక్షలకు హాజరవడానికి వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహాముత్తారం మండలం వజినెపల్లికి చెందిన రక్షిత ఇంటర్మీడియేట్ పరీక్షకు వెళ్లడం కోసం మేడిపల్లి వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో ఎస్సై అభినవ్ చొరవ తీసుకొని పరీక్షకు హాజరయ్యేలా కారులో పంపించారు.

తాగునీటి సమస్య రానివ్వొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ: రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్యను రానివ్వొద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు విధిగా మండల సమావేశాలకు హాజరు కావాలన్నారు. అధికారులు ప్రజలకు జవాబు దారీతనంగా పనిచేయాలని అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన బిల్డింగ్ పనులలో జాప్యంపై పీఆర్ ఏఈ సతీష్‌బాబుపై మండిపడ్డారు. మండలంలోని నూతన అంగన్‌వాడీ బిల్డింగ్స్, సబ్‌సెంటర్లకు త్వరలో నిధులు మంజూరు చేయిస్తానన్నారు. నూతనంగా ఏర్పడ్డ కొత్తపల్లిగోరి మండలానికి త్వరలోనే కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తామన్నారు. మండలంలోని భూసమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతామన్నారు. ఇటీవల పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌లకు ఎమ్మెల్యే శాలువతో సన్మానించి మెమెంటో అందజేశారు. అనంతరం ఎంపీపీ దంపతులు ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించారు. జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీపీఓ ఆశాలత, తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రామ్‌ప్రసాద్, మండల వైద్యధికారిణి హిమబిందు, ఎంఈఓ ప్రభాకర్, రహీం పాషా, ప్రత్యేక పాలన అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న గ్రామస్తులు

మహదేవపూర్: సర్పంచ్‌ల వార్డు సభ్యుల పదవికాలం ముగియడంతో మండలంలోని కుదురుపల్లిలో గ్రామస్తులు వారికి ఆదివారం ఘనంగా వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.